
బాన్సువాడలో చీరలను పంపిణీ చేస్తున్న రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు


రాఘువాపూర్‌లో కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు తదితరులు..


లింగుపల్లిలో సర్పంచ్ సాయిలు

# ఆడపడుచులకు 'బతుకమ్మ' కానుకగా చీరలు

- బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు
- గ్రామాల్లో సందడి


మహ్మద్‌నగర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభారాజు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 6: రాష్ట్రంలోని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ చీరలను కానుకగా అందజేస్తున్నారని జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని పండుగలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, నాయకులు కాశయ్య, మహేందర్, విజయ్, ఇఫ్తాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ అనిత ఆడపడుచులకు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు పండరి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను గాంధారి తోపాటు గండివేట్, గౌరారం, సీతాయిపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. నాగిరెడ్డిపేట మండలంలోని పల్లెబొగుడతండా తండా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజ్‌దాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మద్నూర్ మండలంలోని శేఖాపూర్‌లో బతుకమ్మ చీరలను సర్పంచ్ ఎంకేపటేల్, నాయకుడు మహ్మద్ తదితరులు పంపిణీ చేశారు.

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్, కొత్తాబాది, బోర్లం క్యాంపు, బోర్లం తదితర గ్రామాల్లో బతుకమ్మ చీరలను సర్పంచులు పంపిణీ చేశారు. సర్పంచులు నారాయణ రెడ్డి, నాన్కుబాయి, అంకిత, రాధ, ఎంపీటీసీ సభ్యురాలు పాల్త్య యశోద, పంచాయతీ కార్యదర్శులు నవీన్, పరిపూర్ణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్‌తోపాటు మాందాపూర్, తుజాల్‌పూర్, జనగామ, మల్కాపూర్, ఇస్సానగర్, యాడారం తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. పాల్వంచ మండలంలోని భవానీపేట గ్రామంలో సర్పంచ్ మద్దెల రాజు, ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ రాజనర్సు, వార్డు సభ్యులు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. దోమకొండ మండలంలోని లింగుపల్లి, సీతారాంపూర్‌లో సర్పంచులు సాయిలు, స్వరూప బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సీసీ రాజేశం తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలం రాఘువపూర్‌లో ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ నరేశ్, జడ్పీటీసీ రమాదేవీ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ నిమ్మమోహన్‌రెడ్డి, మామిండ్ల అంజయ్య, సర్పంచ్ సాగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ సొసైటీ ఆవరణలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లింగమేశ్వర్, మున్సిపల్ ఆర్పీలు సునీత, సరిత, ఇంద్రాణి, స్వప్న, సొసైటీ కార్యదర్శి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పిట్లం మండలం తిమ్మానగర్‌లో సర్పంచ్ అనిత..


గాంధారి మండలం నర్సాపూర్‌లో..


పల్లెబొగుడ తండాలో నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఎంపీపీ రాజ్‌దాస్..

## అప్పుల బాధ తాళ లేక ఆత్మహత్య

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 6: అప్పుల బాధతో మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్లారెడ్డి పట్టణంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై గణేశ్ తెలిపిన ప్రకారం.. పట్టణంలోని ఎర్రమన్నుకుచ్చ ప్రాంతానికి చెందిన అల్లం రాములు(35)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూలీ పని చేసుకుంటూ జీవించే అతడు.. ఉపాధి కోసం తొమ్మిది నెలల క్రితం రూ.లక్ష అప్పు చేసి మస్కట్ వెళ్లాడు. అక్కడ ఆరు నెలల వరకు ఎలాంటి పని లభించకపోవడంతో మూడు నెలల క్రితం ఎల్లారెడ్డికి తిరిగి వచ్చాడు. చేసిన అప్పు ఎలా తీర్చాలని మదనపడేవాడు. దీంతో మనస్తాపం చెందిన అతడు గురువారం రాత్రి భోజనం చేసి ఇంట్లో పడుకున్నాడు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు చూడగా ఇంట్లో లేడు. బయటికి వచ్చి చూసేసరికి పక్కనే ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. భార్య లచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గణేశ్ తెలిపారు.

## పశువుల సంత ప్రారంభం


సంతను ప్రారంభిస్తున్న సర్పంచ్ పైడి జానకి

సదాశివనగర్, అక్టోబర్ 6: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో పశువుల సంతను సర్పంచ్ పైడి జానకీ జనార్దన్, ఎంపీటీసీలు సంకరి లక్ష్మి రాజలింగం, ఎడ్ల రేణుకా నర్సింహులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం పశువుల సంత ఉంటుందని, రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగడిలో కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తామని తెలిపారు. ఎంపీటీసీ లక్ష్మిలింగం ఒక పొట్టేలును రూ.పది వేలకు కొని అంగడిని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ సాదక్ అలీ, ఆకుల సిద్ధి రాములు, ఉప సర్పంచ్ చింతల లక్ష్మినారాయణ, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు శేకెల్లి బాల్‌రాజు, వీడీసీ చైర్మన్ ఎడ్ల నర్సింహులు, కార్యదర్శి తిరుమల చక్రధర్ గౌడ్, బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఆకుల శివదినం, విజయ డెయిరీ అధ్యక్షుడు దుబ్బాక నర్సారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల విఠల్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1-ADDITIONAL DISTRICT JUDGE AT NIZAMABAD.
I.A. No. 715/2023
IN
I.A. No.257/2023
IN
O.S. No. 21/2022
**Between:** Vemula Chinna Narasaiah
...Petitioner/Plaintiff
AND
M/S. Vishaka Real Estates & 161 Others.
...Respondents/Defendants
To.
**R-221 Gandhari Vijayalaxmi D/o Rangu Kishan,** Age:35 years, occupation: Housewife, R/o: H.No:5-2-67 R.B Nagar, Kamareddy Town and District, Pincode: 503111, Phone:9010731791. That the above named PETITIONER had filed petition I.A No.257/2022 in the suit bearing number **'O.S. No.21/2022'** by including you as the necessary party to the suit,for which several times **NOTICES** were sent to you through court and RP but returned un-served.
Now the case is posted on **16/10/2023 at 10:30A.M.** for your appearance. You are hereby required to appear before the court either in person or through a pleader, failing which the matter will be decided in your absence.
// By Order of the court //
THAKKALLA PAVAN REDDY, ADVOCATE - ARMOOR, Cell + 91 9000094748

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల అందజేత


స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శోభారాజు

నిజాంసాగర్, అక్టోబర్ 6: అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మహ్మద్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు కాశయ్య, మహేందర్, విజయ్‌కుమార్, ఇఫ్తాకర్, మల్లారెడ్డి, సాయాగౌడ్ పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

డోంగ్లీ, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను వైద్య సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శోభ తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరైన అంగన్‌వాడీలు

నిజాంసాగర్, అక్టోబర్ 6: తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విధులకు హాజరవుతున్నారు. ఈ మేరకు నిజాంసాగర్‌లో పలువురు కార్యకర్తలు విధులకు హాజరు కాగా.. పంచాయతీ కార్యదర్శి గంగారాం వారికి తాళం చెవితోపాటు స్టాక్ రిజిష్టర్లను అందజేశారు.

## రావి ఆకుపై మంత్రి చిత్రం

నిజాంసాగర్, అక్టోబర్ 6: బిచ్కుందకు వచ్చిన వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు మద్నూర్ మండలంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బాసవార్ బాలు రావి ఆకుపై గీసిన మంత్రి చిత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అతడిని అభినందించారు.



## అదృశ్యం కేసు నమోదు


గణేశ్

గాంధారి, అక్టోబర్ 6: మండలంలోని పెద్ద గుజ్జుల్ తండాకు చెందిన బానోత్ గణేశ్ కొన్ని రోజులుగా కనబడడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని ఎస్సై ప్రేమ్‌దీప్ శుక్రవారం తెలిపారు. గణేశ్ గతనెల 27వ తేదీన ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదన్నారు. తెలిసిన ప్రదేశాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.